నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

మహబూబ్‌నగర్
నారాయణపేట

ఆదివారం 17 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 17, 2023

MAHABUBNAGAR
NARAYANPET

పేజీలు : 8
PAGES

- జూరాల, కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పరిధిలో సాగు ప్రశ్నార్థకమేనా..?
- ప్రాజెక్టుల్లో నీళ్లు లేవని క్రాప్ హాలిడే..
- అయోమయంలో ఆయకట్టు రైతులు
- నీళ్లు వదులుతారన్న ఆశతో యాసంగికి..
- ఎమ్మెల్యేలు మాట్లాడినా పట్టించుకోని వైనం
- నారాయణపూర్ కాల్వల మరమ్మతుతో పీజేపీకి స్వల్పంగా నీటిరాక


నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం


నీళ్లందక నిలిచిన కరిగెట పనులు

# సాగు సందిగ్ధం

## ఇక క్రాప్ హాలిడేనా..?

యాసంగి సాగుపై సందిగ్ధం నెలకొన్నది. పంటల వేసే విషయంలో రైతులు అయోమయంలో పడ్డారు. ఈ వానకాలం ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో పంటల సాగుపై అనిశ్చితి నెలకొన్నది. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుతోపాటు మిగితా ప్రాజెక్టుల్లో నీటినిల్వలు తగ్గిపోవడంతో అధికారులు క్రాప్ హాలిడే ప్రకటించారు. కర్ణాటకలోని నారాయణపూర్ డ్యాం కాల్వలకు మరమ్మతులు చేస్తుండడంతో స్వల్పంగా వరద పీజేపీకి విడుదలవుతున్నది. అయినా ఆయకట్టుకు విడుదల చేసే మార్గం కనిపించడం లేదు. గతేడాది జూరాల కింద 14,534 ఎకరాలకు సాగునీరు అందింది. కాగా సంగంబండ రిజర్వాయర్‌లో నీరు పుష్కలంగా ఉండడంతో పంటలకు విడుదల చేస్తున్నారు. అలాగే కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నిండుకుండలా ఉన్నా నీటి విడుదల జరుగుతుందా..? లేదా అన్న గుబులు కర్షకుల్లో మొదలైంది. మక్తల్, దేవరకద్ర, నారాయణపేట ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి, మధుసూదన్‌రెడ్డి, పర్ణిక రెండ్రోజుల కిందట హైదరాబాద్‌లో ఇరిగేషన్ అధికారులను కలిశారు. సాగర్ ఆయకట్టు రైతులకు నీరు విడుదల చేయాలని కోరినా.. అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అంతా ప్రభుత్వం చేతిలో ఉన్నదని చెప్పడంతో వారి విజ్ఞప్తికి ఫలితం శూన్యంగా మారింది. పంటలకు నీళ్లొస్తాయన్న ఆశతో కొందరు రైతులు సాగు పనులు షురూ చేశారు. ఏదిఏమైనా నీరు విడుదల చేయాల్సిందేనని పట్టుబడుతున్నారు.

*- మహబూబ్‌నగర్, డిసెంబర్ 16 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

సెంటర్ స్ప్రెడ్‌లో..


జూరాలలో ప్రస్తుత నీటి నిల్వ

## నీళ్లొచ్చేనా..?

- ఆందోళన చెందుతున్న ఆయకట్టు రైతులు
- నారాయణపూర్ ప్రాజెక్టు కింద క్రాప్ హాలిడేతో జూరాలపై ప్రభావం
- తుంగభద్ర నదిలో తగ్గిన నీటినిల్వలు
- గతేడాది పీజేపీ కింద 14,534, నెట్టెంపాడు కింద 40,044, ఆర్డీఎస్ కింద 33,683 ఎకరాలకు సాగునీరు

4


క్లాక్‌టవర్ వద్ద ఉన్న దుకాణాలు

## బకాయిల కుప్ప

- మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో పేరుకుపోయిన రూ.21కోట్ల అద్దె
- 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.94.80లక్షలు వసూలు
- టెండర్ పొంది కనిపించని దుకాణాదారులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు
- వసూలైతేనే అభివృద్ధి పనులు

వివరాలు 5లో..

## హోరాహోరీగా..

- ముగిసిన అంతర్రాష్ట్ర కబడ్డీ పోటీలు
- పాల్గొన్న తెలంగాణ, ఏపీ, కర్ణాటక రాష్ట్రాల టీంలు
- విజేతగా నిలిచిన భీంపురం జట్టు
- బహుమతులు అందజేసిన నిర్వాహకులు

8


తలపడుతున్న భీంపురం, బింగిదొడ్డి జట్లు